


## శివారు భూములకు నీటి ఎద్దడి లేకుండా

# జాగ్రత్తలు తీసుకోవాలి

కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్







**అమలాపురం, ఫిబ్రవరి 10, నవ భూమి.** శివారు భూములకు సాగునీటి ఎద్దడి తలెత్తకుండా కాలువలు, డ్రైన్లపై అవసరమైన చోట్ల క్రాస్ బండ్లు ఏర్పాటు చేసే దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేసి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ అమలాపురం కలెక్టరేట్ నుంచి జిల్లాస్థాయి అధికారులతో కలిసి. తాసిల్దారులు, ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు, వివిధ మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ రబీ సీజన్లో జిల్లాలో శివారు భూములకు సాగునీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన చోట్ల కాలువలు, డ్రెయిన్ల పై క్రాస్ బండ్లు ఏర్పాటు చేసే దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేసి ఫిబ్రవరి 14 లోపు నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని.. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను పరిష్కరించే అంశంపై నాలుగు పారామీటర్ల ఆధారంగా జిల్లాలకు ప్రతినెలా ర్యాంకులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతినెల ఎన్ని ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు.., స్వీకరించిన ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించడం, నాణ్యతతో పరిష్కరించడం, ప్రజా ప్రతినిధులు ద్వారా వచ్చిన ఫిర్యాదులను ఎలా పరిష్కరిస్తున్నారు అనే అంశాలను పరిగణలోకి తీసుకొని పనితీరు ఆధారంగా ర్యాంకింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు, విఐపి ల నుంచి వచ్చే ఫిర్యాదులను సంబంధిత శాఖల జిల్లాస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలన్నారు. రీ సర్వే పూర్తయిన గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో అందిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలన్నారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా 17 గ్రామాలలో నిర్వహిస్తున్న రీ సర్వేను ఫిబ్రవరి 20 లోపు పూర్తి చేయాలన్నారు. గతంలో సరిహద్దు రాళ్లపై ముద్రించిన చిత్రాలను చెరిపి వేసే ప్రక్రియకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు సంబంధిత ప్రక్రియను ఈనెల 20 లోపు పూర్తిచేయాలని తహసిల్దార్లు సర్వే అధికారులను ఆదేశించారు. జిల్లాలోని 22 మండలాలలో ఆక్వా, ఆక్వాయేతర జోన్లలో ఉన్న చెరువులను రెవెన్యూ, మత్స్యశాఖ సంయుక్తంగా సర్వే నిర్వహించి ఆక్వా జోన్ మ్యాపులను ఈ నెల 20 లోపు తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నూతనంగా నియోజకవర్గస్థాయి విజన్ ప్లాన్ రూపొందించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయన్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత నియోజకవర్గ ప్రత్యేక అధికారి,ఐదు మంది సచివాలయ సిబ్బంది, ఒక ప్రత్యేక నిపుణులు కలిసి ప్రజా ప్రతినిధుల సలహాలు తీసుకొని 2047 విజన్ ప్లాన్ లోని పది సూత్రాలు ప్రతిబింబించేలా జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి ఒక విజన్ ప్లాన్ ను రూపొందించాలన్నారు. జిల్లాలో ఎం ఎస్ ఎం ఈ సర్వేను ఫిబ్రవరి నెలాఖరులోపు పూర్తి చేయాలన్నారు. ఉచిత ఇసుక విధానంలో భాగంగా జిల్లాలో ఎవరైనా మనుషులతో ఇసుకను తవ్వి తీసుకుపోవచ్చని.. ఇసుకను తరలించేటప్పుడు సంబంధిత సచివాలయంలో కూపన్లు రైజ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మట్టి తవ్వకాలకు ఎటువంటి తాత్కాలిక అనుమతులు ఇవ్వలేదని.. అక్రమంగా మట్టి తరలించకుండా రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అయినవిల్లి లో నూతనంగా నిర్మించనున్న విద్యుత్ ఉప కేంద్రానికి సంబంధించి రావులపాలెం, కొత్తపేట, అంబాజీపేట, అయినవిల్లి మండలాలలో ఏర్పాటు చేయాల్సిన 64 విద్యుత్ టవర్లను నిర్మించడానికి రైతులను ఒప్పించే దిశగా సంబంధిత తహసీల్దారులు కృషి చేయాలి అన్నారు. రైతు బజార్లో కల్పించాల్సిన మౌలిక సదుపాయాలపై ప్రతిపాదనలు సిద్ధం చేసి నివేదిక సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి నిషాంతి, జిల్లా రెవెన్యూ అధికారి రాజకుమారి, అమలాపురం కొత్తపేట రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ అధికారులు కే మాధవి,పి శ్రీకర్, డి అఖిల, పిడి డిఆర్డిఏ డాక్టర్ శివ శంకర ప్రసాద్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను త్వరితగతిన

# పరిష్కరించాలి

జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ




**అనంతపురం,ఫిబ్రవరి 10 : నవభూమి** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అర్జీలను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఎ.మాలోల, డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, ఆనంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 405 అర్జీలను జాయింట్ కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్ లో వచ్చిన సమస్యలను ఎలాంటి ఆలస్యం కాకుండా ఎప్పటికప్పుడు నాణ్యత కలిగిన పరిష్కారం చేయాలన్నారు. అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కోపరేటివ్ ఆఫీస్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ కోపరేటివ్స్, కోపరేటివ్ బిల్డ్ ఏ బెటర్ వరల్డ్ అనే పోస్టర్లను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి మల్లికార్జున, డిసిఓ అరుణకుమారి, డిసిసిబి సీఈవో సురేఖారాణి, డీఎల్పిఓ ప్రభాకర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియూసి

# జిల్లా అధ్యక్షుడిగా నీతిపూడి



## మండల బీసీ సెల్ అధ్యక్షులు నున్న లక్ష్మణ్ బాబు జన్మదిన వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్యే చింతమనేని మాజీ ఎమ్మెల్యే గంటా మురళి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బాపారాజు



**దెందులూరు ఫిబ్రవరి 10 నవభూమి** తెలుగుదేశం పార్టీ యువనేత. యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. బీసీ సెల్ దెందులూరు మండల అధ్యక్షులు. పోతునూరు గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నున్న లక్ష్మణ్ బాబు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా కనుల పండుగ వైభవంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఫైర్ బ్రాండ్ దెందులూరు శాసనసభ్యులు చింతామనేని ప్రభాకర్. మాజీ శాసనసభ్యులు ఘంటా మురళి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు. దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు. తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మోతుకూరి నాని బాబు. నియోజకవర్గ కస్టర్ ఇంచార్జ్ బొడ్డేటి మోహన్ బాబు. పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో తిరిగి యువత నాయకులు పోతునూరు గ్రామ పార్టీ కార్యదర్శి నున్న లక్ష్మణ్ బాబు పుట్టినరోజు సందర్భంగా నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో భారీ కేక్ ను దెందులూరు ఎమ్మెల్యే చింతామనేని ప్రభాకర్ కట్ చేసి నున్న లక్ష్మణ్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు యువనేత నున్న శివ భవాని. టిడిపి నేత డొక్కు వెంకటేశ్వరరావు. గండి రాజా. బాయి రాంప్రసాద్. తోపాటు పలువురు ఉన్నారు

## అచ్చమ్మ పేరంటాల్లమ్మ తల్లిని దర్శించుకున్న నాయకులు యిప్పిలి వెంకటేశ్వరరావు

**దెందులూరు ఫిబ్రవరి 10 నవభూమి** జిల్లాలోని కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా సంతాన లక్ష్మిగా పేరుపొందిన దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామదేవత శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లిని దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు యిప్పిలి వెంకటేశ్వరరావు ను గాలాయగూడెం తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. తమ ఆహ్వానాన్ని మన్నించి శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లిని దర్శించుకునేందుకు వచ్చిన టిడిపి నాయకులను ఆలయ కమిటీ టిడిపి విభాగం నాయకులు శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించారు



### విద్యార్థిని ఎట్టి పరిస్థితుల్లోనూ

# రాగింగ్ జోలికి వెళ్లొద్దు

**దెందులూరు. ఫిబ్రవరి 10 నవభూమి** విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో బాగా చదువుతూ అభివృద్ధి చెందాలని జూనియర్ సీనియర్ అంటూ ర్యాగింగ్ జోలికి ఏ ఒక్కరు వెళ్లొద్దని ఒకవేళ వెళితే భవిష్యత్తు కోల్పోతారని ఏలూరు పీఠం వికార్ జనరల్ సెయింట్ జోసెఫ్ విద్యాసంస్థల ప్రిన్సిపల్ డాక్టర్ ఫాదర్ పీ బాల అన్నారు. సోమవారం సోమవరప్పాడు సెయింట్ జాన్స్ విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ డే సమావేశం ర్యాలీ జరిగింది. వికార్ జనరల్ ఫాదర్ బాల జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఏ పని కోసం వచ్చారు ఆ పని పూర్తి చేసుకొని ఒకరికొకరు అన్నదమ్ముళ్ల స్నేహపూరిత వాతావరణం లో కలిసిమెలిసి ఉండాలన్నారు.బాహ్య ప్రపంచంలోకి వెళ్లి ఉజ్వల




భవిష్యత్తు సాధించాలన్నారు. ర్యాగింగ్ భూతం జోలికి వెళితే భవిష్యత్తు కోల్పోవడమే కాకుండా ఆ కుటుంబ సైతం సమాజంలో అవమానాలకు గురవటం తథ్యమన్నారు ప్రభుత్వ సైతం ర్యాగింగ్ చేసే వారిని సహకరించే వారిని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి కళాశాల విద్యాసంస్థల్లో సీసీ కెమెరాలు ఇటువంటి కార్యక్రమాలను చిత్రీకరించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

### ఏపికి దశ దిశ కలిగిన

# ఏకైక నాయకుడు చంద్రబాబు

- కూటమి ప్రభుత్వంలో గ్రామాల్లో ప్రగతి వెలుగులు
- కోదండరాముని గుడి ప్రతిష్ఠ మహోత్సవానికి హాజరైన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

**అనంతపురం జనవరి 10 నవభూమి** ఆంధ్రప్రదేశ్ కు దశ దిశ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.ఓడిచెరువు మండలం చౌడం పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన కోదండ రాముని ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి సోమవారం విచ్చేసిన సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లి రఘునాథరెడ్డి మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 మాసాలలోనే సంక్షేమం ,అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామాల్లో ప్రగతి వెలుగులు వచ్చాయిని గుర్తు చేశారు. చౌడంపల్లి గ్రామస్తుల ఆహ్వానం మేరకు గ్రామానికి విచ్చేసి నూతనంగా నిర్మించిన ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలో సీతా రామలక్షణుడు, ఆంజనేయ స్వామి ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండల కన్వీనర్ జయచంద్ర, టీడీపీ నాయకులు రాజారెడ్డి, శివారెడ్డి ,కృష్ణమూర్తి ,సోమశేఖర్ ,హనుమంతు రెడ్డి ,తిప్పన్న ,బోరు రమణ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.గుంతకల్లు ప్రభాకర్ తల్లి నాగలక్ష్మి అంత్యక్రియలకు హాజరైన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కదిరి మండలం కౌలేపల్లి గ్రామానికి చెందిన గుంతకల్లు ప్రభాకర్ తల్లి నాగలక్ష్మి గారి అంత్యక్రియలకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరై భౌతికయానికి పూల మాల వేసి



నివాళులు అర్పించారు. ప్రభాకర్ తల్లి నాగలక్ష్మి గారు మృతి అత్యంత బాధాకరమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఆ కుటుంబానికి ఆమెలేని లోటు తీరనిలోటు అన్నారు. తల్లిని కోల్పోయి తీవ్ర విషాదంలో ఉన్న ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ఇవ్వాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కోరుకున్నారు. నాగలక్ష్మి కుమారులు సుధాకర్ ,ప్రభాకర్ ,శ్రీకాంత్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మాజీ మంత్రితోపాటు ఓడి చెరువు మండల కన్వీనర్ జయచంద్ర ,రాజారెడ్డి వల్లపు సోమశేఖర్ ,శంకర్ తదితరులు వెంట ఉన్నారు.

# ఐఎన్‌టియూసి జిల్లా అధ్యక్షుడిగా నీతిపూడి

**అమలాపురం. ఫిబ్రవరి10. నవభూమి** కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడిగా నగరం గ్రామానికి చెందిన నీతిపూడి బాలసత్యనారాయణ నియమితులయ్యారు .నగరంలోని కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొండేటి చిట్టిబాబు ఆదివారం నియామక ఉత్తర్వులు అందించారు ఈ సందర్భంగా ఆయనను జిల్లా అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు మరియు నాయకులు ఆయనను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు .నీతి పూడి బాల సత్యనారాయణ మాట్లాడుతూ. జిల్లా అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు సారధ్యంలో అందరినీ కలుపుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహమ్మద్ ఆరిఫ్. మాచవరపు శివన్నారాయణ. అప్పన శ్రీరామకృష్ణ. చిట్టాల రామ జోగేశ్వరరావు గడ్డం వెంకటేశ్వరరావు. బత్తుల శ్రీను పాల్గొన్నారు



## భీమ నాగలింగేశ్వర స్వామికి అలంకరణ

### అలంకరణ చేయించిన గాలాయగూడెం గ్రామ ప్రముఖులు మణికంఠ కన్స్ట్రక్షన్ అధినేత గంటా కోటేశ్వరరావు అచ్చమ్మ దంపతులు

### 30 రకాల డ్రై ఫ్రూట్స్ తో నాగ భీమ లింగేశ్వర స్వామి వారి ఆలయంలో అలంకరణ





**దెందులూరు ఫిబ్రవరి 10 నవభూమి** మండలంలోని గాలాయగూడెం గ్రామంలో అత్యంత పవిత్రమైన శ్రీ భీమ నాగ లింగేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం గాలాయగుడెం గ్రామానికి చెందిన గ్రామ ప్రముఖులు మణికంఠ కన్స్ట్రక్షన్స్ అధినేత గంటా కోటేశ్వరరావు అచ్చమ్మ దంపతులు శివలింగానికి రకరకాల ప్రత్యేక డ్రైఫ్రూట్స్ తో ప్రత్యేక అలంకరణ చేయించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు.

## అచ్చమ్మ పేరంటాల్లమ్మ తల్లిని దర్శించుకున్న సూర్య ఎంటర్ప్రైజెస్ అధినేత చామర్తి కృష్ణారావు

**దెందులూరు ఫిబ్రవరి 10 నవభూమి** చల్లని తల్లిగా కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా సంతాన లక్ష్మిగా పేరుపొందిన దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామదేవత శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లిని ప్రముఖ వ్యాపారవేత్త సూర్య ఎంటర్ప్రైజెస్ సంస్థల అధినేత చామర్తి కృష్ణారావు అచ్చమ్మ తల్లి దర్శించుకున్నారు. గాలాయగూడెం అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. తమ ఆహ్వానాన్ని మన్నించి శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లిని దర్శించుకునేందుకు వచ్చిన నాయకులను ఆలయ కమిటీ టిడిపి విభాగం నాయకులు శాలువా పూలదండలతో చామర్తి కృష్ణారావును ఘనంగా సత్కరించారు. అమ్మవారిని పలువురు ఆలయ కమిటీ సభ్యులు దర్శించుకున్నారు





# చంద్రబాబుది రైతు రాజ్యం

- రైతు వ్యవసాయానికి 9 గంటలు నాణ్యమైన విద్యుత్
- 40 వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ పార్మర్లు రైతులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





**అనంతపురం జనవరి 10 నవభూమి** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ది రైతు రాజ్యమని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు మండల కేంద్రంలో రైతులకు వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు పంపిణీ కార్యక్రమం తో పాటు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈరోజు 40 వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను రైతులకు అందించామని గొప్పగా చెప్పుకొనే విధంగా ఇది మంచి ప్రభుత్వం అని చెప్పుకోవడానికి ఇదే నిదర్శనం అన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది అనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గొప్ప ఆలోచన అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్తచెరువు ముఖపట్నం పుట్టపర్తి రూరల్ మండలాలకు సుమారు 40 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు మంజూరయ్యాయని వీటి విలువ సుమారు 1. 72 కోట్లు ఉన్నారు. ఈ ఖర్చును ప్రభుత్వమే భరించి రైతుల నుంచి సర్వీస్ కు రూ. 10,600 లు మాత్రమే వసూలు చేస్తోందని గుర్తు చేశారు. అదేవిధంగా విద్యుత్ ఏ ఈ కార్యాలయం 23 లక్షలతో భవనాన్ని నిర్మించామని అన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని తెలిపారు.వైసిపి పాలనలో విద్యుత్ వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిందని పేర్కొన్నారు. దేశంలో 70 శాతం మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని గుర్తు చేశారు. పూర్వం రైతులు పాడిపంటలతో కుటుంబాలు కలకలలాడేటివిని నేడు ఆ పరిస్థితి లేదన్నారు. రైతులు వ్యవసాయ సాగుకు పెట్టులేక పెట్టుబడులు పెట్టలేక వెనుకడుగు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ పెట్టుబడి తో లాభసాటి పంటలు సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క రైతుకు వ్యవసాయ విద్యుత్ సర్వీసులు అందజేస్తామని తెలిపారు. ట్రాన్స్ ఫార్మర్లు కోసం రైతులు ఎవరు వ్యవసాయ అధికారులకు కానీ స్థానిక ప్రజాప్రతినిధులకు కానీ వీటి కోసం డబ్బులు ఇవ్వద్దని సూచించారు. విద్యుత్ సర్వీసులు ,ట్రాన్స్ఫార్మర్లు కావాల్సిన రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొస్తే తక్షణం వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో ఈ శివరాముడు, ఏఈ లు వెంకటేష్ నాయక్, చంద్ర నాయక్, శ్రీనివాసులు ,టీడీపీ మండల నాయకులు కన్వీనర్లు వలిపి శ్రీనివాసులు, రామకృష్ణ మల్లిరెడ్డి, విజయ్ కుమార్ ,టీడీపీ సీనియర్ నాయకులు సామకోటి ఆదినారాయణ ,బంగారు కృష్ణమూర్తి, వల్లపు సోమశేఖర్ ,బైరాపురం సర్పంచ్ రవి, కేశాపురం లక్ష్మీనారాయణ రెడ్డి మరవ కుంటపల్లి మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.గ్రంథాలయ ఉద్యోగుల క్యాలండర్ ఆవిష్కరణ..కొత్త చెరువులో గ్రంథాలయ ఉద్యోగుల సంఘం 2025 క్యాలండర్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు ఆవిష్కరించారు.

# ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోరా

- దుమ్ము ధూళితో వరుస ప్రమాదాల
- అసంపూర్తిగా కుకునూరు రోడ్డు నిర్మాణ పనులు
- దుమ్ముతో ఇబ్బందులు పడుతున్న ద్విచక్ర వాహనదారులు
- పట్టించుకోని అధికార యంత్రాంగం








**కుకునూరు నవభూమి (విలేకరి) ఫిబ్రవరి 10 :-** పోలవరం నిర్వాసితుల గ్రామాలైన కుకునూరు మండలంలో చేపట్టిన 40 కిలోమీటర్ల మేర ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిపివేయడంతో రోడ్డుపై ప్రయాణించు వాహనదారులు తరచు ప్రమాదాల భారీగా పడుతున్నారు.గడచిన రెండు నెలలలో రోడ్డుపై లేచే దుమ్ము కారణంగా రెండు ట్రాక్టర్లు కాలువలోకి దూసుకుపోగా,భద్రాచలం కు చెందిన వ్యక్తి కారుతో సహా రోడ్డు పక్కన ఉన్న పొదలలోకి దూసుకుపోయిన ఘటనలు చోటు చేసుకున్నాయి.తాజాగా ఆదివారం కివ్వాక గ్రామంలో ఒక కారు బోల్తా కొట్టిన ఘటనలో వాహనంలో ప్రయాణికులు చిన్నగాయ%శీ% లేకుండా బయటపడగా, కారు నుజ్జు నుజ్జు అయిన ఘటన జరిగినది.ఆదివారం జరిగిన ఘటన మరువకముందే సోమవారం దుమ్ము కారణంగా ఇదే గ్రామంలో ఎదురెదురుగా వస్తున్న కారు బైకు ఢీ కొట్టుకోవడం జరిగింది. ఘటనలో బైకు పై వస్తున్న వ్యక్తి స్వల్ప గాయాలతో బయటపడటం జరిగినది. రెండు వారాల క్రితం లంకాలపల్లి గ్రామం వద్ద బైకు పై ప్రయాణిస్తున్న వ్యక్తులు కంకర రాళ్లు కారణంగా బైకు జారి పడిపోవడంతో ప్రయాణికులు గాయాల బారిన పడడం జరిగినది. ఇన్ని ప్రమాదాలు జరుగుతున్న సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలకు పాల్పడకుండా నిమ్మకునిరెత్తినట్లు వ్యవహరించడం మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజల ప్రాణాలు గాలిలో కలవక ముందే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇటీవల జరిగిన ప్రమాదాలు ఇక ముందు ముందు ఏన్ని చూడాల్సి వస్తుందో అని గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా రోడ్డు పూర్తి చేయకుండా అసంపూర్తిగా పనులు చేసి వదిలి వేయడం వలన బడికి వెళ్తున్న చిన్నారులు దుమ్ము కారణంగా శ్వాసకోశ సంబంధిత వ్యాధులు వాటిల్లే ప్రమాదం ఉందని చిన్నారుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు పక్కనే ఉన్న గ్రామ ప్రజలు దుమ్ముతో తరచూ ఇళ్ళు శుభ్రం చేసుకోవాల్సి వస్తుందని గ్రామ ప్రజలు వాపోతున్నారు.కనీసం రోడ్డుపై నీళ్లు చల్లే ప్రక్రియైన చేపట్టాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఎప్పటికైనా స్పందించి అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మాణం పనులు యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని,తరచు జరుగుతున్న ప్రమాదాలను నివారించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## తమలపాకుల(పుట్టింటి పట్టుచీర)తో అలంకరణలో దర్శనమిచ్చిన శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి



**దెందులూరు ఫిబ్రవరి 10 నవభూమి** గాలాయగూడెం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ అచ్చమ్మ పేరంటాలు తల్లి అమ్మవారి 68వ వార్షికోత్సవాల 7 వ రోజు సందర్భముగా అమ్మవారు ప్రత్యేక తమలపాకులతో (పట్టు చీర తో) అలంకరణ లో భక్తులకు దర్శనమిచ్చారు.భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద ఎత్తున పేరంటాలమ్మ తల్లిని దర్శించుకున్న పలు గ్రామాల ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు

## పోతునూరు సత్యనారాయణపురం గ్రామాల్లో ఈ క్రాప్ పంటను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ దాత్రి రెడ్డి





**దెందులూరు ఫిబ్రవరి 10 నవభూమి** ప్రతి రైతు తప్పనిసరిగా తమ భూముల వేసే పంటలకు సంబంధించి ఈక్రాప్ ద్వారా వేసిన పంటను నమోదు చేయించుకుంటే మాత్రమే పంట నష్టం గాని లేదా ప్రభుత్వ పథకాలు గాని లేదా ప్రకృతి విపత్తులప్పుడు నష్టపరిహారానికి అర్హత ఉంటుందని ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ దాత్రి రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని పోతునూరు. సత్యనారాయణపురం గ్రామాల్లో జిల్లా జాయింట్ కలెక్టర్ దాత్రిరెడ్డి ఈ క్రాప్ సూపర్ చెక్ నిమిత్తము దెందులూరు మండలం పోతునూరు గ్రామంలో ని వ్యవసాయ శాఖ.ఉద్యనవన శాఖ అధికారులతో కలిసి పంటల నమోదు ను పరిశీలించారు

## ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటుపై త్వరగా నిర్ణయం తీసుకోండి

**నెల్లూరు,ఫిబ్రవరి 11,(నవభూమి)::**నెల్లూరులో 100 పడకల ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేసేలా త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి.. ఈఎస్ఐసి డైరెక్టర్ జనరల్ అశోక్ కుమార్ సింగ్ కు విజ్ఞప్తి చేశారు.సోమవారం ఢిల్లీలోని డైరెక్టర్ జనరల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ వేమిరెడ్డి.. ఈ సందర్భంగా హాస్పిటల్ ఏర్పాటుపై సుదీర్ఘంగా చర్చించారు. స్థల పరిశీలనకు సంబంధించి అంశాలపై మాట్లాడారు. త్వరితగతిన నిర్ణయం తీసుకుని హాస్పిటల్ ఏర్పాటు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



### చిన్నారులలో నులిపురుగు

# నివారణతోనే ఆరోగ్యం




**అమలాపురం . ఫిబ్రవరి నవభూమి ..**ఫిబ్రవరి . 19 సంవత్సరాలు వయసు లోపు చిన్నారు ల్లో నులిపు రుగులను నివారిస్తేనే చిన్నారుల ఆరోగ్యం మెరుగ్గా ఉం టుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక మండల పరిధిలోని వన్నె చింతల పూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో నులి పురుగుల నివారణ దినోత్సవం సంద ర్భంగా ఆల్బెం డజోల్ మాత్రలను పిల్లలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేసి చిన్నారుల చేత మ్రింగింప చేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మూడు లక్షల 4వేల 318 మంది చిన్నారులు ఉండ గా వీరి కొరకు 3,40,000 మాత్రలు సిద్ధం చేసినట్లు ఆయన వెల్లడించారు. డీ వార్మిం గ్ డే సందర్భంగా మధ్యా హ్న భోజన అనం తరం అరగంట తర్వాత 19 ఏళ్ళ లోపల వయసు ఉన్న వారందరికీ ఈ మాత్రలు పంపిణీ చేసి మ్రింగించే కార్యక్రమాన్ని ఏకకాలంలో అన్ని పాఠశాలల్లో చేపట్టాలని ఆదే శించారు. నులిపు రుగు లను నివారిస్తేనే చిన్నారుల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంద న్నారు .నులి పురుగులతో చిన్నారి నుంచి వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారనీ. పొట్టలోకి ఇవి సులువుగా చేరిపోయి హాని కలిగిస్తున్నాయనీ రోగనిరోధక శక్తి తక్కువగా ఉండేవారిలో ఈ సమస్య ఎక్కువగా ఉంటుందన్న నేపథ్యంలో ఈ నెల 10న ప్రపంచ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు .అంగన్వాడీలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు అందించేందుకు వైద్య సిబ్బంది ఏర్పాట్లు చేశా రన్నారు .పరిశుభ్రత అత్యంత ముఖ్యమని గడ్డి, బురద లేదా బహిరంగ ప్రదేశాల్లో లేకుండా ఆడొ ద్దని పిల్లలకు సూచించాలన్నారు. పిల్లలు కూర గాయలు, పండ్లు తినేముందు వాటిని శుభ్రంగా కడగాలనీ. కాచి వడబోసిన నీటిని తాగించాలనీ. చేతులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు.. అప్పటికప్పుడు వండిన ఆహారాన్ని మాత్రమే పిల్లలకు వడ్డించాలని సూచించారు. ఈ కార్య క్రమంలో జిల్లా వైద్యా రోగ్యాధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర, డీఈవో షేక్ సలీం భాష, ఏడిఎం అండ్ హెచ్ ఓ భరత్ లక్ష్మి, ఫ్యామిలీ డాక్టర్ ఎం సుమలత, వైద్యురాలు లక్ష్మీప్రసన్న, ప్రోగ్రాం కోఆర్డినేటర్ జాన్ లెవి సిడిపిఓ విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

### వ్యాయామం చేయండి..


# ఆరోగ్యంగా జీవించండి

- మహిళలందరికీ అందుబాటులో "హైటెచ్ జిమ్ స్టూడియో"
- హైటెచ్ జిమ్ స్టూడియోని ప్రారంభించిన ఎస్సై రంగనాథ్ గౌడ్
- పెద్ద పెద్ద నగరాలకు దీటుగా మహిళాల హైటెచ్ జిమ్ స్టూడియో
- హైటెచ్ జిమ్ స్టూడియో అధినేత ఎం ప్రసాద్



**నెల్లూరు,ఫిబ్రవరి 10,(నవభూమి)::**నేటి సమాజంలో ప్రతి ఒక్కరు వారి వారి వృత్తిలో పడిపోయి.. బిజీ బిజీగా సమయాన్ని గడుపుతూ ఆరోగ్యాన్ని పట్టించుకోవడంలేదని.. ప్రతి ఒక్కరు కొంచెం సమయాన్ని కేటాయించి.. వ్యాయామం చేస్తే.. రోగాలు దరిచేరకుండా ప్రతిఒక్కరు ఆరోగ్యంగా జీవించవచ్చని కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ పేర్కొన్నారు.కోవూరు నియోజకవర్గ పరిధిలో సాలుచింతాల సెంటర్ దగ్గర నూతన హై-టెచ్ జిమ్ స్టూడియో ప్రత్యేక మహిళా జిమ్ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ పాల్గొని.. హై-టెచ్ జిమ్ స్టూడియో ఎం ప్రసాద్,కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి అట్టహాసంగా హై- టెచ్ జిమ్ స్టూడియో ప్రత్యేక మహిళా జిమ్ ని ప్రారంభించారు.హై- టెచ్ జిమ్ స్టూడియో ప్రత్యేక మహిళా జిమ్ ప్రారంభానికి విచ్చేసిన రంగనాథ్ గౌడ్ కు హై-టెచ్ జిమ్ స్టూడియో ఎం ప్రసాద్ శాలువాతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎస్ఐ రంగనాథ్ గౌడ్ మాట్లాడుతూ పెద్ద పెద్ద నగరాలకు ఇటుగా సాలు చింతల సెంటర్ దగ్గర కేవలం మహిళల కోసం హై-టెచ్ జిమ్ స్టూడియో ప్రత్యేక మహిళా జిమ్ ఏర్పాటు చేసిన హై-టెచ్ జిమ్ స్టూడియో అధినేత ప్రసాద్ కు అభినందించారు.దినం దినం అభివృద్ధి చెందుతూ.. ఇటువంటి హై-టెచ్ జిమ్ స్టూడియో ప్రారంభించాలని ఆకాంక్షించారు.హై-టెచ్ జిమ్ స్టూడియో అధినేత ప్రసాద్ మాట్లాడుతూ హై-టెచ్ జిమ్ స్టూడియోలో ప్రత్యేక మహిళా జిమ్ ని సాలు చింతాల సెంటర్ దగ్గర ప్రారంభించామన్నారు. జిమ్ ప్రారంభానికి విచ్చేసిన కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ జిమ్ లో ప్రత్యేకంగా మహిళల కోసం ప్రారంభించడం జరిగిందని.. మహిళలు అందరూ ఈ జిమ్ ని ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హై-టెచ్ జిమ్ స్టూడియో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలలో ప్రతిభ కనబరిచిన ఏఎన్నార్ స్కూల్ విద్యార్థులు



**అనంతపురం జనవరి 10 నవభూమి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలను విజయవాడ నగరంలోని మన కళ్యాణ వేదికలో నిర్వహించడం జరిగింది.విశ్వం ఎడ్యుటెక్ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలను విశ్వం ఎడ్యుటెక్ సంస్థ సీఈఓ హరిచరణ్, రాయలసీమ జోనల్ మేనేజర్ శివాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. అబాకస్ పోటీలలో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 975 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నట్లు వారు తెలియజేశారు. ఈ అబాకస్ పోటీలలో ఏఎన్ఆర్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు .అబాకస్ సీనియర్ విజువలైజేషన్ విభాగంలో 5వ తరగతి విద్యార్థి బి.రవి వరుణ్ యాదవ్ కన్సలేషన్ ప్రైజ్ సాధించగా,స్టార్ జూనియర్స్ విభాగంలో రెండవ తరగతి విద్యార్థిని బి. భాగ్యోదయ స్టార్ ఛాంపియన్ షఫ్ ప్రైజ్ సాధించినట్లు ఎఎన్ఆర్ స్కూల్ కరస్పాండెంట్ వై.ఆంజనేయ రెడ్డి తెలియజేశారు. బహుమతులు సాధించిన విద్యార్థులను వారి తల్లి,దండ్రులు, ఏఎన్ఆర్ స్కూల్ యాజమాన్యం మరియు సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలిపి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ఉప్పర సంఘం నూతన పాలకవర్గం ఎన్నిక



**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 10 (నవభూమి):** స్థానిక పట్టణంలో ఉప్పర సాగర సంగం నూతన పాలకవర్గాన్ని గౌరవ అధ్యక్షులు మరియు అధ్యక్షుడి సమక్షంలో సోమవారం ఎన్నుకున్నారు. ఉప్పర కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో గౌరవ అధ్యక్షులు యు యం బల్లెన్న మరియు నూతన అధ్యక్షులు బసరుకోడు వీరేంద్ర అధ్యక్షతన కొత్త నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా బండల హరి, ప్రధాన కార్యదర్శిగా యుఎం బాలాజీ, సహాయ కార్యదర్శి యువై ఎల్లప్ప, కోశాధికారిగా యూ యం మహేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా యు యం చరణ్ తేజ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా అధ్యక్షుడు బసరుకోడు వీరేంద్ర మాట్లాడుతూ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి సహకారంతో సగర సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని సగరుల సమస్యల పరిష్కారంకై కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో పర కల్యాణ మండపం ప్రెసిడెంట్ యు వీరేష్, యు రమేష్, యు ఏం వెంకటేష్, కళ్ళుబాయ్ శీను, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరిని కలిసిన యువనేత చట్టుమాల బాలకృష్ణ



**దెందులూరు ఫిబ్రవరి 10 నవభూమి** ఈ తెలుగుదేశం కూటమి ప్రభుత్వంలో కావాలని కొంతమంది అర్హులైన వారిని సైతం పింఛన్లు పథకాలను నిలుపుదల చేస్తున్నారని టిడిపి నాయకులు ఎన్ని అక్రమ కేసులు బనాయిస్తూ వైసిపి వారిని ఇబ్బందులు పెడుతున్నారని ఇది ఎక్కువ కాలం ఉండదని దెందులూరు మాజీ శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. దెందులూరు మండలం కొత్తగూడెం పంచాయతీ పరిధిలోని కొమురేపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నేత చట్టుమాల బాలకృష్ణ పెదవేగి మండలం కొండలరావుపాలెం గ్రామంలోని మాజీ శాసనసభ్యుడు అబ్బాయి చౌదరి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమానికి తనవంతుగా ఒక సైనికుల్లా పనిచేస్తానని బాలకృష్ణ అబ్బాయి చౌదరికి తెలిపారు

# పరీక్షల్లో ఒత్తిడిని అధిగమిస్తేనే మంచి ఫలితాలు

- విద్యార్థుల్లో స్ఫూర్తి నింపిన ప్రధాని మోదీ పరీక్షా పేచర్చ కార్యక్రమం
- నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు,ఫిబ్రవరి 10 :** విద్యార్థులందరూ ఒత్తిడిని అధిగమించి ప్రశాంతంగా పరీక్షలకు రాస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని జిల్లా కలెక్టర్ ఆనంద్ పిలుపునిచ్చారు.సోమవారం ఉదయం భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ ఢిల్లీ నుంచి నిర్వహించిన పరీక్షా పే చర్చ- 8వ ఎడిషన్ కార్యక్రమాన్ని వీడియో ప్రసారం చేయగా, స్థానిక ఈఎస్ఆర్ఎం నగరపాలకసంస్థ ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థులతో కలిసి కలెక్టర్ వీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ సూచించిన విధంగా విద్యార్థులందరూ ఒత్తిడితో కాకుండా ప్రశాంతంగా పరీక్షలకు హాజరుకావాలన్నారు. ప్రధాని మోదీ దేశవ్యాప్తంగా విద్యార్థుల కోసం నిర్వహించిన పరీక్ష పే చర్చ కార్యక్రమం విద్యార్థుల్లో మరింత స్ఫూర్తి నింపుతుందన్నారు. విద్యార్థులు మానసికంగా, ధృడంగా ఉంటే ఫలితాలు కూడా అనుకూలంగా వుంటాయని చెప్పారు.మోదీ పిలుపుమేరకు పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులందరూ తమ అమ్మ పేరుతో ఒక మొక్కను నాటి సంరక్షించాలన్నారు. తగిన ప్రణాళికను రూపొందించుకుని క్రమపద్ధతిలో విద్యనభ్యసించాలని,పరీక్షలను భయపడుతూ కాకుండా తాము నేర్చుకున్న పాఠ్యాంశాలను పూర్తిగా అర్థం చేసుకుని రాస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ ఉద్బోధించారు. పదోతరగతి వరకు విద్యార్థులకు లక్ష్యాలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉండదన్న కలెక్టర్, చదువుపై దృష్టిసారిస్తే మంచి లక్ష్యాలు సాధించేందుకు మార్గం ఏర్పడుతుందన్నారు. విద్యార్థులందరూ పరీక్షాపే చర్చ కార్యక్రమంలో ప్రధాని మోదీ సందేశంతో స్ఫూర్తి పొంది ఉత్తమ ఫలితాల సాధనకు ఇప్పటినుంచే సంసిద్ధం కావాలనికలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిఇవో బాలాజీరావు, సమగ్రశిక్ష ఎపిసి వెంకటసుబ్బయ్య, హెచ్ఎం శివరామప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు




నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్

**నెల్లూరు,ఫిబ్రవరి 10,(నవభూమి)::** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతినెలా మూడవ శనివారం అన్నిశాఖల అధికారులు స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివోలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో ఉపాధిహామీ పథకం ద్వారా ఇంకుడు గుంతల నిర్మాణం,చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావడం, గ్రామపంచాయతీల్లో సామాజిక మరుగుదొడ్ల భవన నిర్మాణాలను పూర్తిచేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు.అలాగే మున్సిపాలిటీల్లోని వార్డుల్లో పరిశుభ్రతా కార్యక్రమాలు చేపట్టడం, తడిచెత్త, పొడిచెత్తను వేరుగా సేకరించడం, బ్లూ, రెడ్, గ్రీన్ డస్టుబిన్లను ప్రజలకు అందించడం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.ప్రతినెలా మూడోశనివారం చేపట్టే స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలపై ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.జిల్లాలోని చాలా మండలాలు ఉపాధిహామీ పనుల కల్పనలో బాగా వెనుకబడి వున్నాయని, అన్ని మండలాల్లో 70 నుంచి 80శాతం తగ్గకుండా పనులు కల్పించేందుకు ఎంపిడివోలు, ఎపీవోలు లక్ష్యం నిర్దేశించుకుని పనిచేయాలన్నారు. ఎవరైనా నిర్లక్ష్యంగా వుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. సచివాలయాల పరిధిలో ఎంఎస్ఎంఈ సర్వే, హౌస్‌హోల్డ్ సర్వేలో వేగం పెంచాలన్నారు.పిఎం సూర్యఘర్ యోజన పథకంపై పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని విద్యుత్‌శాఖ అధికారులకు సూచించారు.రిజిస్ట్రేషన్,వెండర్ సెలక్షన్,సోలార్ ప్యానల్ ఇన్‌స్టాలేషన్, సబ్సిడీ మెదల్కైన దశలను పక్కాగా అమలు చేయాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్సులో జడ్పీ సీఈవో విద్యారమ,డ్వామా పిడి గంగా భవాని, డిపివో శ్రీధర్‌రెడ్డి,విద్యుత్,ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈలు విజయన్,వెంకట రమణ,తదితరులు పాల్గొన్నారు.

## దెందులూరు బిఆర్ అండ్ డి స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో లిజాతీయ

# నులిపురుగుల నివారణ దినోత్సవం

**దెందులూరు ఫిబ్రవరి 10 నవభూమి** దెందులూరు బిఆర్ అండ్ నర్సింగ్ కాలేజీ ఆవరణలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమం కాలేజీ కరస్పెండెంట్ సుగిశెట్టి నూకరాజు ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి మూడవ సంవత్సరం విద్యార్థి లిబి.సైల జలి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 10వ తేదీన నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. నులిపురుగులు అంటే మనం తీసుకునే ఆహారంలో ఆహారంతో పాటు పేగులోకి ప్రవేశించి ,రక్తంలోని పోషకాలను అవి పీల్చుకోవటం వల్ల చిన్నారులు అనారోగ్యాన్ని పొందుతున్నారు. ఇవి సాధారణంగా ఏలిక పాములు, నులిపురుగులు, కొంకి పురుగులు .అయితే ఈ నులిపురుగులు మనం పరిసరాలను శుభ్రముగా ఉంచుకోకపోడం వల్ల మరియు బహిరంగ మలవిసర్జన చేయడం వల్ల వేగంగా అభివృద్ధి చెందుతాయి. నులుపురుగుల నివారణ దినోత్సవాన్ని ముందురోజు ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని పాఠశాల యందు విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి. నివారణకు లిఆల్బెండొజొల్‌లి మాత్రలను 1 లేక 2 సంవత్సరాల చిన్నారులకు అరమాత్ర ,3 నుండి 19 సంవత్సరాలు వరకు ఒక మాత్ర ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## వెయ్యి డప్పులతో ఏలూరు జిల్లా కలెక్టరేట్ వద్ద ఏప్రిల్ 28న దళిత సేన మహా ధర్నా



**ఏలూరు-నవభూమి:** వెయ్యి డబ్బులతో ఏలూరు జిల్లా కలెక్టరేట్ వద్ద ఏప్రిల్ 28వ తేదీన దళిత సేన మహా ధర్నా నిర్వహిస్తున్నామని దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ అన్నారు.దళిత సేన రాష్ట్ర కార్యాలయం ఏలూరు నగరంలో ఏర్పాటుచేసిన దళిత సేన కార్యకర్తల సమావేశంలో దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జజ్జువరపు రవి ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో డప్పు కళాకారులు నీ , చర్మకారులు ని ఆర్థికంగా ఆదుకునేందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు డప్పు కళాకారులు చెప్పులు కుట్టే చర్మకారులు యొక్క ఆర్థిక పరిస్థితిని మరియు పెరుగుతున్న నిత్యవసర ధరలను దృష్టిలో పెట్టుకుని వీరి యొక్క పెన్షన్ 4000/ రూపాయలు నుండి 6000/ రూపాయలకు పెన్షన్ పెంచాలని అదేవిధంగా విరికి సంక్షేమ పథకాలు అమలుకు మరియు సబ్సిడీ రుణాలు అమలు చేయాలని మరియు లీడ్ క్యాప్ వ్యవస్థను ప్రక్షాళన చేయాలని అందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం వీరి యొక్క న్యాయమైన డిమాండ్ ను నెరవేర్చాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దళిత సేన డప్పు కళాకారులతో ఏప్రిల్ నెల 28 వ తేదీ న 1000 డప్పులతో ఏలూరు జిల్లా కలెక్టరేట్ వద్ద దళిత సేనమహా ధర్నా నిర్వహిస్తున్నట్లు జిజ్జువరపు రవి ప్రకాష్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో దళిత సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు తూర్పుగోదావరి జిల్లా ఇన్చార్జి కాకర్లమూడి వెంకటరావు దళిత సేన ఏలూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు బేతాళ జయసుధ పశ్చిమగోదావరి జిల్లా దళిత సేన అధ్యక్షులు చీలి మోహనరావు ఏలూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సికా కొల్లు స్టాలిన్ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి పింగుల ఈదియ మరియు దళిత సేన కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం ఎంతమేర పెరిగింది..!




**నెల్లూరు,ఫిబ్రవరి10,(నవభూమి)::** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో సహా దేశవ్యాప్తంగా అటవీ విస్తీర్ణం పెరుగుదలపై ఎంపీ వేమిరెడ్డి లోక్‌సభలో పలు ప్రశ్నలు వేశారు.డిసెంబర్, 2024లో విడుదలైన ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్ - 2023 ప్రకారం, 2021 నుంచి దేశంలోని అడవులు, చెట్ల విస్తీర్ణం 1445.5 చదరపు కి.మీ మేర పెరిగిందనేది వాస్తవమేనా అని ప్రశ్నించారు.ఆంధ్రప్రదేశ్లోని జిల్లాల వారీగా పెరుగుదల వివరాలు కోరారు. దేశంలోని పశ్చిమ, తూర్పు కనుమల్లో అటవీ విస్తీర్ణం తగ్గుముఖం పట్టిందనేది నిజమేనా అని ఆరా తీశారు.ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర పర్యావరణం,అటవీ,వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా,పర్యావరణం,అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం 2024 డిసెంబర్ 21న విడుదల చేసిన ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్ (%×ూఖీ=%) 2023 ప్రకారం.. 2021 %×ూఖీ=% రిపోర్టుతో పోలిస్తే దేశంలో అడవులు,చెట్ల విస్తీర్ణంలో 1445.81 చదరపు కిలో.మీటర్లు నికర పెరుగుదల ఉందన్నారు. ప్రస్తుతం దేశంలో మొత్తం అటవీ, చెట్ల విస్తీర్ణం 8,27356.95 చదరపు కిలోమీటర్లు కాగా.. ఇది దేశ భౌగోళిక విస్తీర్ణంలో 25.17% గా ఉందన్నారు.ఐఎఫ్ఆర్ -2023 ప్రకారం,దేశంలోని అటవీ విస్తీర్ణం 7,15342.61 చదరపు కిలోమీటర్లు కాగా.. ఇందులో పశ్చిమ కనుమలలోని పర్యావరణ సున్నిత ప్రాంతాలు కూడా ఉన్నాయని వివరించారు.ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్ - 2013తో పోలిస్తే.. ఐఎఫ్ఆర్ -2023 మధ్య గత పదేళ్లలో దేశంలో 16630.25 చదరపు కిలోమీటర్ల అటవీ విస్తీర్ణం పెరిగిందని వివరించారు. పశ్చిమ కనుమలలోని పర్యావరణ సున్నిత ప్రాంతంలో చాలా దట్టమైన అడవుల విభాగంలో 3465.12 చదరపు కిలోమీటర్ల పెరుగుదల నమోదైనట్లు పేర్కొన్నారు.ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2023 రిపోర్టు ప్రకారం 2021తో పోలిస్తే విజయనగరం జిల్లాలో అత్యధికంగా 35.35 శాతం, నెల్లూరు జిల్లాలో 17.77శాతం,కోనసీమ జిల్లాలో 10.68 శాతం పెరుగుదల ఉందన్నారు.

### అనంతపురం జిల్లా జాతీయ రహదారుల అభివృద్ధిలో జిల్లా మహార్దశ

# అభివృద్ధికి కృషి చేస్తాం

**అనంతపురం జనవరి 10 నవభూమి** ఢిల్లీలోని జాతీయ రహదారుల చైర్మన్ శ్రీ సంతోష్ కుమార్ యాదవ్ ని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ , రాయదుర్గం శాసనసభ్యులు %డ% ప్రభుత్వ విప్ శ్రీ కాలువ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు అనంతపురం పార్లమెంట్ సభ్యులుఅంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ రహదారులను కలుపుతూ అనేక రహదారులను మరింత విస్తరించాలని, పట్టణాలు రోజురోజుకు అభివృద్ధి చెందుతున్నాయని వాటికి అనుగుణంగా జాతీయ రహదారులను మరింత విస్తరించాలని జిల్లాకు తగినంత నిధులు కేటాయించాలని తెలియజేశారు. ముఖ్యంగా కర్ణాటక రాష్ట్రానికి దగ్గరగా ఉన్న హిరేహాల్ మండలం నందు బ్రిడ్జ్ రీ మోడిఫికేషన్ చేసి బ్రిడ్జ్ అండర్ పాస్ ఏర్పాటు చేయాలని అనంతపురం - తాడపత్రి జాతీయ రహదారి,సింగనమల మండల్ మీదుగా జాతీయ రహదారిపై పెద్ద చెరువు వద్ద అండర్ బ్రిడ్జి నిర్మించాలని తాడపత్రి- బెంగళూరు వెళ్ళు జాతీయ రహదారి, ఆలూరు కోన వద్ద సర్వీసు రోడ్డును ఏర్పాటు చేయాలని,అనంతపురం పట్టణం నందు జాతీయ రహదారిని పడమర వైపు వచ్చినట్లు సిఫారసులు పంపాలని తెలియజేశారు. బళ్లారి నుంచి బొమ్మనహల్లు,కనేకల్లు క్రాస్ మీదుగా గుండ్లపల్లి క్రాస్ వరకు జాతీయ రహదారిని ఏర్పాటు చేయాలని కోరారు.అనంతపురం జిల్లా అభివృద్ధిలో భాగంగా ఒక వైపు కర్ణాటక, బెంగళూరు, మరోవైపు రాష్ట్ర రాజధానికి, ఇంకోవైపు చెన్నైకి జాతీయ రహదారులు ఉండడం వల్ల ఇతర జిల్లాలను కలుపుతూ, ఇతర రాష్ట్రాలను కలుపుతూ కావలసినన్ని జాతీయ రహదారులను అనుమతులు మంజూరు చేయాలని రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాస అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ తో కలసి ఢిల్లీలోని జాతీయ రహదారుల చైర్మన్ కార్యాలయంలో కేంద్ర చైర్మన్ కి జిల్లాకు సంబంధించినటువంటి రహదారులకు అనుమతులు మరియు నిధులు కేటాయించాలని కోరినారు.


ఎం పి అంబికా లక్ష్మీనారాయణ

### రూ.8 కోట్లతో

# ఏటిగట్టు పటిష్ఠం

**యలమంచిలి, (నవభూమి):3** మండల పరిధిలో రూ.8కోట్ల గోదావరి ఏటిగట్టు పటిష్ఠం చేసే పనులు జరుగుతున్నాయి. పనులను మంత్రి నిమ్మల రామానాయుడు ఆదివారం పరిశీలించారు. నాడు జగన్ పాలనలో గోదావరి ఏటిగట్టును పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, నేడు చంద్రబాబు పాలనలో ఏటిగట్టును పటిష్ఠం చేస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పనులపై కన్జర్వెన్సీ అధికారులతో సమీక్ష అనంతరం దొడ్డిపట్లలో మంత్రి రామా నాయుడు విలేకరులతో మాట్లాడారు. బూరుగు పల్లి వద్ద గోదావరి ఏటిగట్టుకు గండి పడితే 10 నుంచి 12 మండలాలు నీట మునిగే పరిస్థితు లు ఎదురవుతాయని, నివారణకు టీడీపీ ప్రభు త్వ హయాంలో రూ.6కోట్లు నిధులతో గ్రోయిన్స్ నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. 2019%-% 24 జగన్ ప్రభుత్వంలో కనీసం రూపాయి పని, తట్ట మట్టి వేసిన దాఖలాలు లేకపోవడంతో వరద సమయంలో ప్రజలు ముంపుభయానికి గురయ్యారన్నారు. వరద సమయంలో ఏటిగట్టు బలహీనంగా ఉన్నచోట్ల ఆయా గ్రామాల ప్రజ లు, యువకులు రాత్రింబవళ్లు గస్తీకాసి.. సర్వేబా దులు, ఇసుక బస్తాలు వేసుకుని గ్రామాలను ముంపునుంచి కాపాడుకున్నారన్నారు. జగన్ ప్రభుత్వం చేతులెత్తేస్తే ప్రజలే తమను తాము కాపాడుకున్నారన్నారు. ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. నిధుల సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు ఏటిగట్టును పటిష్టం చేసేందుకు రూ.8కోట్లు నిధులు మంజూరుచేశారని మంత్రి రామానాయుడు వివరించారు. ఆనాడు జగన్‌కు 151 సీట్లు ఇచ్చి అధికారం కట్టబెడితే అన్ని రంగాలను, వ్యవస్థలను సర్వనాశనం చేశాడన్నారు. నేడు కష్టాల మధ్య కూడా అభి వృద్ధి, సంక్షేమం దిశగా చంద్రబాబు విజన్, పవన్‌కల్యాణ్ తోడు, మోదీ అండతో సుపరిపా లన అందిస్తున్నారని ప్రజలు అర్థం చేసుకోవాల న్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రోడెక్కి పోరాటంచేస్తే గానీ వరదసాయం అందేదికాదని, నేడు కూటమి ప్రభుత్వంలో వరదనీరు గడప వద్దకు వస్తుందని తెలిసిన వెంటనే సాయం అందించామని మంత్రి రామానాయుడు తెలి పారు. రాష్ట్రంలో ఇరిగేషన్ అత్యవసర పనుల నిమిత్తం చంద్రబాబు మంజూరుచేసిన రూ. 320 కోట్ల నిధుల పనులను మార్చి నెలాఖరు లోగా పూర్తయ్యేలా దృష్టిపెట్టామన్నారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యం చేసిన ఏటిగట్లను బలో పేతం చేయడం, మురుగుకాలువల్లో పూడికతీత పనులు, గేట్లు, లాకులు, షట్టర్లు, లాకులు, రోప్ లు వంటి అత్యవసర పనులను సరిచేస్తున్నా మన్నారు. నాడు ఇరిగేషన్‌శాఖలో 12ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల ప్రమోషన్లకు ఆ మోదముద్ర వేసి ఉద్యోగుల గౌరవాన్ని కాపాడు తున్నామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం రాజకీ య ప్రేరేపితంగా 386 మంది ఇరిగేషన్ ఉద్యోగు లపై విజిలెన్స్ కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతుంటే వాటి నుంచి ఉద్యోగులను విముక్తు లను చేశామని మంత్రి రామానాయుడు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు బోనం నాని, మామిడిశెట్టి పెద్దిరాజు, ఆరుమిల్లి రామశ్రీనివాస్, రుద్రరాజు సత్యనారాయణరాజు, చిలుకూరి బాలాజీ, బొప్పన హరికిషోర్, చిట్టూరి ఆంజనేయులు, చేగొండి రవిశంకర్, దేగల సత్తికొండ తదితరులు పాల్గొన్నారు.



## ఉరుకుంద ఈరన్న స్వామివారి సన్నిధిలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్

### స్వామివారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

### రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్






**కౌతాళం, ఫిబ్రవరి10 నవభూమి:** మండలంలోని ఉరుకుంద శ్రీ లక్ష్మి నరసింహ (ఈరన్న) స్వామి వారిని సోమవారం రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ తోళ్ల మంజునాథ్ దర్శించుకున్నారు. దర్శనానికి విచ్చేసిన రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ తోళ్ల మంజునాథ్ ని దేవస్థానం ఈవో, పూజారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువా పూలమాలతో సన్మానించి స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరన్న స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. స్వామివారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌతాళం మండల జనసేన నాయకులు రామాంజనేయులు, పెద్దకడబూరు మండలం జనసేన నాయకులు గణేష్, జనసేన నాయకులు రాజు, అబ్దుల్, ఖాదర్, ఈరన్న, రాంప్రసాద్, ఆలం, బాషా, సాయిబన్న, రామంజి, హుసేని, మహమ్మద్, తెలుగుదేశం యువ నాయకులు ఏరిగేరి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి జయంతి చౌదరిని కలిసిన. ఎంపీ హరీష్

**అమలాపురం. ఫిబ్రవరి10. నవభూమి .**రాష్ట్రంలో కోనసీమ జిల్లాతో సహా వివిధ విద్య నై పుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు పై కేంద్ర విద్యా నైపుణ్య అభివృద్ధి శాఖ సహాయ మంత్రి జయంతి చౌదరి నీ బుధవారం అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ మర్యాదపూర్వకంగా కలిసి నూతనంగా ఏర్పడిన అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు ప్రక్రియను వేగవతం చేయాలని జవహర్ నవోదయ విద్యాలయాన్ని మంజూరు చేయాలని ఐటిఐ కాలేజీల ఆధునికరణ త్వరగా పూర్తిచేసే విద్యార్థుల పారిశ్రామిక అవసరాలకు తగిన నైపుణ్యాలను పెంచుకునేలా తయారు చేయాల్సిన ఆవశ్యకత గురించి రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో నైపుణ్య అభివృద్ధి మౌలిక సదుపాయాలు పై మంత్రితో చర్చించి వినతి పత్రం సమర్పించినట్లు ఎంపీ ఒక ప్రకటనలో తెలియజేశారు



## రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



**బాపట్ల - నవభుమి :** నియోజకవర్గంలోని పిట్లవానిపాలెం, కర్లపాలెం మండలలో భారీ ఎత్తున రేషన్ మాఫియా జరుగుతుందని ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జై భీంరావు భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య పేరొన్నారు. కర్లపాలెం మండల పరిధిలో బాపట్ల రూరల్ పోలీస్ వారు 60 బస్తాలు రేషన్ బియ్యాన్ని సోమవారం రాత్రి పట్టుకోవడం జరిగిందన్నారు.బాపట్ల నియోజక వర్గంలో పిట్లవానిపాలెం, కర్లపాలెం,బాపట్ల పరిధిలో ఒక సిండికేట్గా తయారయ్యి డీలర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నరన్నారు.ప్రజల దగ్గర రేషన్ బియ్యం కొని మాకు కేజీ రూ.15 రూపాయలు కే అమ్మకపోతే మీపై కేసులు రాపిస్తామని పిట్లవానిపాలెం మండలంలో కొంతమంది సిండికేట్గా అయ్యి బాపట్ల నియోజకవర్గం డీలర్లు మొత్తాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మా దృష్టికి వచ్చిందన్నారు.బాపట్ల నియోజకవర్గం డీలర్లు మొత్తం దాదాపుగా 183 మంది ఉంటే ప్రతినెల రూ.1000 రూపాయలు చొప్పున,ఇంకో ప్రతి మూడు నెలలకు ఒకసారి రూ.1300 చొప్పున వసూలు చేస్తున్నారని కొంతమంది డీలర్లు మా దృష్టికి తీసుకు వచ్చారని పర్రె కోటయ్య మీడియా సమావేశంలో తెలిపారు.పంచదార, కందిపప్పు ఇవ్వకుండా బియ్యం మాత్రమే ఇస్తున్నారని కొంతమంది మహిళలు వాట్సప్ గ్రూపులో కూడా తెలిపారన్నారు.రేషన్ బియ్యం సిండికేట్ వారు మేము స్థానిక ఎమ్మెల్యే తాలూకా అని చెప్పటం జరిగింది దీనివల్ల కూటమి ప్రభుత్వానికీ ఎమ్మెల్యే నరేంద్ర వర్మకి చెడ్డ పేరు వస్తుందన్నారు.సివిల్ సప్లై అధికారులను,ఎమ్మెల్యే నరేంద్ర వర్మని జై భీంరావు భారత పార్టీ తరఫున కోరుతున్నామని పర్రె కోటయ్య తెలిపారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరంకు రావులపాలెంలో ఘనస్వాగతం



**రావులపాలెం నవభూమి:**ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్డీయే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడానికి ఏలూరు వెళ్తున్న పేరాబత్తుల రాజశేఖర్ కు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివి గణేష్ కుమార్,జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్,వాసిరెడ్డి రాంబాబు ఘన స్వాగతం పలికారు. అనంతరం భారీ సంఖ్యలో వాహనాలతో ర్యాలీగా కొత్తపేట నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,కె వి సత్యనారాయణ రెడ్డి,కరుటూరి నరసింహారావు,పాలూరి సత్యానందం,గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు,కేతా శ్రీను,కంఠంశెట్టి శ్రీనివాస్,బండారు బాబీ,తోట స్వామి,అంబటి కిషోర్,అయినవిల్లి సత్తిబాబు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆరోగ్య రుగ్మతలకు నులిపురుగులే ప్రధాన కారణం



**బాపట్ల - నవభూమి :** చిన్నారులలో వచ్చే వివిధ రకాల ఆరోగ్య రుగ్మతలకు నులిపురుగులే ప్రధాన కారణమని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ అన్నారు.జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని కావూరు బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులతో సమావేశమయ్యారు.ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయమ్మ మాట్లాడుతూ శరీరంలో నులిపురుగుల వ్యాపి వలన ఎదుగుదల మందగించి రక్తహీనత జ్ఞాపక శక్తి తగ్గుట తదితర సమస్యలు ఏర్పడతాయన్నారు.దీని నివారణకు కాను ప్రతి ఒక్కరు నులి పురుగులు నివారణ ముందును తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం డి వార్మింగ్ ముందును ఉచితంగా పంపిణీ చేస్తుందని దీనిని ప్రతి ఒక్క విద్యార్థి తప్పక తీసుకొని వారి ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని తెలిపారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులకు నులిపురుగుల మందును పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.పురుషోత్తం, ఆర్డిఓ రామలక్ష్మి,ప్రిన్సిపాల్ నాగమణి,ఎమ్మార్వో సిహెచ్ పద్మావతి,ఆర్ఐ మౌనిక,కావూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సాలెహ జుబేర్, అబ్దుల్,సమద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి శివరాత్రి వేడుకలకు మంత్రి గొట్టిపాటిని ఆహ్వానించిన బొజ్జల సుధీర్ రెడ్డి



**అమరావతి, ఫిబ్రవరి 10 నవభూమి** ప్రతీ ఏటా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా శ్రీకాళహస్తిలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్న మహా శివరాత్రి వేడుకలకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కి ఆహ్వానం అందింది. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఏపీ సచివాలయంలోని బ్లాక్-1 లో మంత్రులు గొట్టిపాటి రవి కుమార్, నిమ్మల రామానాయుడు లను కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలోనే అత్యంత అట్టహాసంగా నిర్వహించనున్న ఈ వేడుకలకు కుటుంబ సమేతంగా హాజరుకావాలని సుధీర్ రెడ్డి ఇరువురు మంత్రులకు కోరారు.

## ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టాలి

**దేవరపల్లి, నవభూమి:** ప్రజా సంక్షేమం, అభివృద్ధిపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టిపెట్టాలని ఎంపీపీ కేవీకే దు ర్గారావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం జరిగిన సర్వసభ్య సమావేశానికి ఆయన విచ్చే సి మాట్లాడారు. మండలంలో ప్రధాన సమస్యలపై అధికారు లు దృష్టి సారించాలని, వేస విలో తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా వచ్చే మండల పరి షత్ సమావేశానికి అధికారు లంతా హాజరుకావాలని, అభి వృద్ధి పనులపై దృష్టి సారించాల న్నారు. దేవర పల్లి విద్యుత్శాఖ ఏఈ సీహెచ్.వెంకట్రావు మా ట్లాడుతూ వేసవిలో తాగునీరు అందించడానికి 3ఫేస్ విద్యుత్ అందజేస్తామని, కొత్త ట్రాన్స్ఫా ర్మర్లు ఏర్పాటు చేస్తామన్నారు. హెచ్టీ లైన్ల కింద ఇళ్ల నిర్మాణానికి అధికారులు అనుమతి ఇవ్వొద్దని ఆయన చెప్పారు. కాలనీల్లో ఇళ్ల నిర్మా ణం కోసం ఉన్న బోర్ల ద్వారా కొంత మంది రైతులు నీటిని పొలాలకు తరలిస్తున్నారని, అది చట్టవిరుద్ధమని అన్నారు. డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యవసాయ భూములు డిజిటల్ సర్వే చేస్తున్నామన్నారు.



## ఘనంగా చల్ల చింతలపూడి గ్రామంలో శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఉత్సవాలు

**దెందులూరు ఫిబ్రవరి 10 నవభూమి** మండలంలోని చల్ల చింతలపూడి గ్రామంలో చిన్న కాశీగా పేరుపొందిన శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఉత్సవాలు శివరాత్రి సందర్భంగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని చల్ల చింతలపూడి శివాలయ ఉత్సవ కమిటీ తెలిపింది. ఈ ఉత్సవాల్లో భాగంగా ఐదు రోజులు పాటు అంగరంగ వైభవంగా కనుల పండుగగా శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఉత్సవాలను ఘనంగా నెరవేస్తున్నామని ఐదు రోజులు పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు దీనిలో భాగంగా సోమవారం శివాలయం వద్ద ఉత్సవ ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులు పనులను ప్రారంభించారు

పీఠాధిపతి శ్రీ చంద్రశేఖర్ స్వామి మృతి

## నివాళులు అర్పించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి



**కౌతాళం, ఫిబ్రవరి10(నవభూమి న్యూస్):** మండలంలోని ఉప్పరాళ్ళు శ్రీ కనకప్ప తాత మఠం పీఠాధిపతి శ్రీ చంద్రశేఖర్ స్వామి సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి సోదరుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి మృతి దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. స్వామి గారి ఆత్మ శాంతి కలుగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. పీఠాధిపతి శ్రీ చంద్రశేఖర్ స్వామి మరణం బాధాకరమని వాపోయారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఘనంగా ఎంపి గడ్డం వంశీకృష్ణ జన్మదిన వేడుకలు



**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 10 (నవభూమి):** భీమారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆరెపల్లి గ్రామం లో ఘనంగా పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పోడేటి రవి, మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి, ఆరెపల్లి తాజా మాజీ సర్పంచ్ అనపర్తి రమేష్, సోషల్ మీడియా మండల ఇంచార్జ్ దాసరి సంపత్, సీనియర్ నాయకులు వేల్పుల శ్రీనివాస్, నర్సింగాపూర్ మాజీ సర్పంచ్ దుర్గం మల్లేష్, ఉస్కుమల్ల శ్రీనివాస్, గుండు తిరుపతి, దాసరి మాంతయ్య, సృజన్, ఫకృద్దీన్, దాసరి ప్రకాష్, బోయిని శ్రీను, పోతాం సమ్మయ్య, వెంకటేష్, జాడి రాజు, మామిడి మహేష్ తదితరులు పాల్గొన్నారు

## అచ్చమ్మ తల్లి సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే అబ్బాయి చౌదరి జిల్లా వైసీపీ అధ్యక్షుడు.జెపి



**దెందులూరు .ఫిబ్రవరి.10 నవభూమి** శ్రీ అచ్చమ్మ పేరంటాలు తల్లి సన్నిధికి దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి వైఎస్ఆర్సిపి ఏలూరు నియోజకవర్గం సమన్వయకర్త మామిళ్ళపల్లి జయ ప్రకాష్ సోమవారం రాత్రి వచ్చారు. గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలు తల్లి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్నారు. అబ్బాయి చౌదరి జయప్రకాష్ కు ఆలయ కమిటీ ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పూజల అనంతరం ప్రధాన అర్చకులు శర్మ ఇరువురికి దీవెనలు ఇచ్చి శేష వస్త్రం అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అబ్బాయి చౌదరికి జయప్రకాష్ కు అమ్మవారి జ్ఞాపకను అందజేశారు. పోతునూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి డి వి ఆర్ కే చౌదరి జ్ఞాపికను ఇరువురికి అందజేశారు. వీరి వెంట దెందులూరు ఏలూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు రాష్ట్ర జిల్లా.నియోజకవర్గ మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్సిపి అభిమానులు. వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేరాబత్తుల గెలుపు... గోదావరి జిల్లాల అభివృద్ధికి మలుపు

### లిమంత్రి గొట్టిపాటి రవి కుమార్

**ఏలూరు, ఫిబ్రవరి 10 (నవభూమి)** ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌ని గెలిపించాలని ప.గో జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కోరారు. ఎమ్మెల్సీగా రాజశేఖర్ ని గెలిపిస్తే గోదావరి జిల్లాల అభివృద్ధికి పట్టం కట్టినట్లే అని అన్నారు. నేడు జరిగిన కూటమి అభ్యర్థి రాజశేఖర్ నామినేషన్ కార్యక్రమానికి మంత్రి గొట్టిపాటి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి ఎన్నికలు ఎక్కడ నిర్వహించినా సరే కూటమి అభ్యర్థుల విజయం లాంఛనమే అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని మంత్రి తెలిపారు. కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసి పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని కోరారు.





## భోజన సమయంలో విద్యార్థులు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి

### ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**అనంతపురం జనవరి 10 నవభూమి** విద్యార్థులు భోజన సమయంలో చేతులు శుభ్రంగా కడుక్కోవాలనీ నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విద్యార్థులకు సూచించారు. పుట్టపర్తి మున్సిపాలిటీలోని ఎనుమలపల్లి ప్రభుత్వ హైస్కూల్ లో సోమవారం జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. విద్యార్థులు నిత్యం పరిశుభ్రంగా ఉండాలని కోరారు. రోజులో బయటకు వెళ్లినప్పుడు చేతులు ఎక్కడ పడితే అక్కడ ముట్టుకొని అదే చేతులతో ఆహారాన్ని తీసుకుంటే కడుపులో నులి పురుగులు పడి కడుపు నొప్పి తదితర వ్యాధులు వస్తాయని అన్నారు. ఈ విషయంలో విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. చేతులు శుభ్రంగా ఉంచుకోవాలనీ అప్పుడే మంచి ఆరోగ్యవంతులుగా ఉంటారని పేర్కొన్నారు.అనంతరం విద్యార్థులకు నులి పురుగుల నిర్మూలన టాబ్లెట్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధాన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం ఐక్య వేదిక రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా షఫీ



**మార్కాపురం, ఫిబ్రవరి 10 (నవభూమి)** ముస్లిం ఐక్య వేదిక రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా మార్కాపురం చెందిన జర్నలిస్ట్ షేక్ షఫీ నియమితులయ్యారు. జర్నలిస్టుగా క్రైమ్ కౌంటర్ పత్రిక ద్వారా ప్రజలకు విశేష సేవలు అందిస్తూ నిత్యం ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వెళ్తూ పరిష్కరించేలా చేస్తున్న షఫీ కి రాష్ట్ర పదవి వరించటం సంతోషంగా ఉందని ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన జర్నలిస్ట్ లు సోమవారం హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ముస్లింల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారికి న్యాయం జరిగేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నట్లు వారి పేర్కొన్నారు.

## రామచంద్రపురంలో సత్యసాయి శత జయంతి వేడుకలు

**మాడుగుల ఫిబ్రవరి 10 నవభూమి** : మండల కేంద్రం మాడుగుల లో గ్రామ శివారు ప్రాంతమైన రామచంద్రపురం లో ఆదివారం స్వామి వారి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా పర్తి యాత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలు సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యం లో నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి వారిని గ్రామం లో పల్లకిలో ఊరేగిస్తూ స్వామి వారి మహిమలను ఆశయాలను గిరిజనులకు వివరించారు.అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి , వారికి వస్త్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో స్వామి వారి సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

